జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 85 7-4-2026 వెల: రూ.2/- పేజీలు: 06

విలేకరులు కావలెను
జాతీయ దిన పత్రిక తొలివెలుగు మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.



# కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి

**ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి**

**కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**విజయన్ హయాం ముగిసిందని,యూడీఎఫ్ పాలన రాబోతోందని వ్యాఖ్య**

**విజయన్ రాసిన లేఖకు తిరుగు లేఖ రాసిన రేవంత్‌రెడ్డి**

**ఆర్థిక సూచీల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలోఉందని వెల్లడి**

హైదరాబాద్: ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేరళ, తెలంగాణల మధ్య కాదని, కేరళలోని యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్య జరుగుతున్నాయన్న వాస్తవాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ గ్రహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను విజయన్ ఎప్పుడైనా వచ్చి పరిశీలించవచ్చని పేర్కొన్నారు. 'పినరయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు మహిళా నేతలను కూడా నేను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా. రాష్ట్రంలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చు. అతిథులుగా మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఎప్పుడైనా వచ్చి మా రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు..'అంటూ సవాల్ విసిరారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు మంగళవారం..కోవలం, మాలవిక్కర, పతానపురం నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులను

2లో

# గల్ఫ్‌లో మారణహోమం తప్పదు

**ఇక డెడ్‌లైన్లను పొడిగించేది లేదని వెల్లడి**

**ఇప్పటిదాకా వాడని ఆయుధాలతో దాడి: వాన్స్**

**అయినా తగ్గే ప్రసక్తే లేదని బదులిచ్చిన ఇరాన్**

**కోటిన్నర మందిమి ప్రాణత్యాగాలకు సిద్ధం**

**ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రకటన**

**మౌలిక వసతుల చుట్టూ మానవహారాలు!**

**ఖర్గ్ దీవిపై మళ్లీ అమెరికా భారీ దాడులు**

**50 సైనిక లక్ష్యాలు ధ్వంసమైనట్టు వెల్లడి**

**8 బ్రిడ్జిలు, రైల్వేస్టేషన్లపై ముమ్మర దాడులు**



2లో

జెరూసలేం: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కనీవిని ఎరగని స్థాయికి చేరాయి. తక్షణం దారికి రాని పక్షంలో ఇరాన్‌ను భస్మీపటలం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "మీకిచ్చిన గడువు ముగియనుంది. మంగళవారం రాత్రి 8 (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 5:30) గంటలకల్లా మాతో ఒప్పందానికి రావాలి. తక్షణం హార్ముజ్ జలసంధిని తెరవడం వంటి చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇరాన్‌ను సమూలంగా తుడిచిపెట్టేస్తాం. ఒకే ఒక్క రాత్రిలో ఆ దేశమంతటినీ సర్వనాశనం చేస్తాం. కనీసం జీవం తాలూకు ఆనవాళ్లు కూడా మిగలకుండా వారి నాగరికతనే నాశనం చేస్తాం" అంటూ మంగళవారం ఉదయం అల్టిమేటం జారీ చేశారు.

"ఇదంతా జరగాలని నేనేమీ కోరుకోవడం లేదు. కానీ ఇరాన్ దారికి రాకుంటే జరిగేది అదే!" అన్నారు. ఇరాన్‌కు విధించిన డెడ్‌లైన్లను ట్రంప్ ఇప్పటికే నాలుగుసార్లు పొడిగించడం తెలిసిందే. "ఈసారి మాత్రం అలాంటిదేమీ ఉండబోదు. ఇదే చివరి డెడ్‌లైన్" అని ఆయన స్పష్టం చేశారు. ట్రూత్ సోషల్‌లో

# రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ

గత ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలోని రుషికొండపై నిర్మించిన భవనాలపై పెద్ద వివాదం రేగింది.. అయితే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.. ఇప్పటికే నాలుగు సార్లు సమావేశమైన కమిటీ.. ఈ రోజు 5వ సమావేశం నిర్వహించింది.. ఈ సమావేశంలో గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై సమగ్రంగా చర్చ కొనసాగింది. సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ సమావేశం జరిగింది. మంత్రులు పయ్యావుల కేశవ్, బాల వీరాంజనేయ స్వామి, వర్చువల్‌గా పాల్గొన్నారు. సమావేశంలో విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్ వినియోగంపై కీలక నిర్ణయాల దిశగా చర్చలు జరిగాయి. రుషికొండలోని ఈ భవనాలను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే అవకాశాలపై కమిటీ ప్రత్యేకంగా చర్చించింది అని ఈ సందర్భంగా వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్ఢ సీఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం కొండపై 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు, మొత్తం 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ఈ భూమిని ఎలా సమర్థవంతంగా వినియోగించాలనే అంశంపై వివిధ ప్రతిపాదనలు పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ భవనాలను



2లో

### సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ..

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం.!

**రాయలసీమను సౌర విద్యుత్ కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**


**రూ. 39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం**

**1,11,278 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు కల్పన**

**పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు**

**రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నట్లు అంచనా..**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



2లో

# ఏపీలో ఉద్యోగల జాతర.. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం..

**మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయాలు..!**

**ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు**

**మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**

**ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగాలను ట్రాక్ చేయాలని ఆదేశాలు**

**ఆధార్/భీజ ద్వారా ప్రతి ఉద్యోగాన్ని అనుసంధానం చేసే నిర్ణయం**

**787 కంపెనీలతో కుదుర్చుకున్న వీశీఖం పురోగతిపై పర్యవేక్షణ**



# రాష్ట్రంలో నిర్బంధ పాలన, పోలీస్ రాజ్యం నడుస్తోంది

**హరీష్ రావు ఆగ్రహం**

**రైతుల పరామర్శలో అరెస్ట్**

**'పోలీస్ రాజ్యం' ఆరోపణ**

**భూసేకరణపై డిమాండ్**





# బెంగాల్‌లో 91 లక్షల ఓట్లు తొలగింపు

**ఎస్ఐఆర్‌తో 11.85 శాతం ఓట్లు రద్దు**

**ముస్లింల మెజార్టీ కలిగిన ముర్షిదాబాద్‌లో అత్యధికంగా ఓట్ల తొలగింపు**

**ఓట్ల తొలగింపునకు గురైన బాధితులకు అండగా ఉంటామన్న మమతా బెనర్జీ**

# గల్ఫ్‌లో మారణహోమం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు పోస్టులు పెట్టారు. కాసేపటికే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఇరాన్‌కు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. వెంటనే సంప్రదింపులకు రాకపోతే యుద్ధంలో ఇప్పటిదాకా వాడని ఆయుధాలను ఇరాన్‌పై ప్రయోగిస్తామని పేర్కొన్నారు! అయితే అమెరికా బెదిరింపులకు లొంగేది లేదని ఇరాన్ కుండబద్దలు కొట్టింది. ప్రాణాలొడ్డి పోరాడేందుకు తనతో పాటు ఏకంగా 1.4 కోట్ల మంది ఇరానీలు సిద్ధంగా ఉన్నట్టు అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రకటించారు. వారితో పాటు తాను కూడా యుద్ధరంగంలోకి దిగుతానని ఎక్స్ పోస్టులో స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా దుస్సాహసానికి దిగితే గల్ఫ్ అంతటా మారణహోమం సృష్టిస్తామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జీసీ) విభాగం హెచ్చరించింది. అమెరికా, దాని మిత్ర దేశాలకు కొన్నేళ్లపాటు గల్ఫ్ నుంచి చమురు, గ్యాస్ అందకుండా చేస్తామని పేర్కొంది. విద్యుత్కేంద్రాలు, బ్రిడ్జిలను పేల్చేస్తానని ట్రంప్ బెదిరించిన నేపథ్యంలో కీలక మౌలిక వనరులను దాడుల బారినుంచి కాపాడుకునేందుకు వాటి చుట్టూ మానవహారాలుగా ఏర్పడాల్సిందిగా ప్రజలకు ఇరాన్ ప్రభుత్వం పిలుపునిచ్చింది. యువత, అథ్లెట్లు, కళాకారులు, విద్యార్థులతో సహా అందరూ ముందుకు రావాలని కోరుతూ ప్రభుత్వ ఉన్నతాధికారి అలీరెజా రహీమీ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. అంతేగాక బాలల చేతికి కూడా ఆయుధాలిచ్చి యుద్ధ రంగంలోకి పంపేందుకు కూడా ఇరాన్ సిద్ధమవుతున్నట్టు వార్తలొస్తున్నాయి! చెక్‌పాయింట్ల వద్ద పహారాకు ప్రతి ఇంటి నుంచీ పిల్లల్ని పంపాల్సిందిగా ఐఆర్‌జీసీ పిలుపునివ్వడం ఆందోళన కలిగిస్తోంది. ఇరానీలు భారీగా వలస బాట పడుతున్నట్టు వార్తలొస్తున్నాయి. యుద్ధం అత్యంత భీకర రూపు దాల్చవచ్చన్న సంకేతాల నడుమ, ఏం జరగనుందోనని ప్రపంచమంతా ఊపిరి బిగబట్టింది!

### నలిపేస్తున్నాం: నెతన్యాహు

టెహ్రాన్, కరాజ్, తబ్రిజ్, కషన్, కోమ్ తదితర నగరాల్లో కనీసం 8కి పైగా బ్రిడ్జిలను తమ యుద్ధ విమానాలు ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. "ఐఆర్‌జీసీ వాటిని ఆయుధాల సరఫరాకు వాడుకుంటోంది. అందుకే వాటిని పేల్చేయాలని ఆదేశించా" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. ఇరాన్‌ను అన్నివిధాలా నలిపేస్తున్నామని చెప్పుకొచ్చారు.

### భారీగా ఇరాన్ ప్రతి దాడులు

ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీగా ప్రతి దాడులకు దిగింది. గల్ఫ్ దేశాలపైనా విరుచుకుపడింది. ముఖ్యంగా సౌదీ అరేబియాను లక్ష్యంగా చేసుకుంది. ప్రపంచంలోనే అతి పెద్ద పారిశ్రామిక నగరం జుబెయిల్‌పై డ్రోన్ల వర్షం కురిపించింది. ఆ ప్రాంతమంతా భారీ పేలుళ్లతో దద్దరిల్లిపోతున్న వీడియో వైరల్‌గా మారింది. దాడుల తీవ్ర దృష్ట్యా సౌదీని బహ్రెయిన్‌తో కలిపే కీలకమైన కింగ్ ఫహాద్ వంతెనను తాత్కాలికంగా మూసేశారు.

### పౌర సదుపాయాలపై దాడులా?

ఇరాన్‌లో పౌర సదుపాయాలు, ఇంధన వ్యవస్థలపై దాడులు చేస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటిపై దాడులు అంతర్జాతీయ చట్టాలకు, యుద్ధ నియమాలకు విరుద్ధమని ఐరాసతో పాటు ఫ్రాన్స్ తదితర దేశాలు దుయ్యబట్టాయి.

ఇరాన్‌పై మంగళవారం అమెరికా, ఇజ్రాయెల్ భారీ స్థాయి దాడులకు దిగాయి. చమురు రవాణాకు ఆయువుపట్టైన ఖర్గ్ ద్వీపంపై అమెరికా మరోసారి విరుచుకుపడింది. కనీసం 50కి సైనిక లక్ష్యాలను వైమానిక దాడుల్లో నేలమట్టం చేసినట్టు వెల్లడించింది. అయితే అక్కడి చమురు నిల్వలు, క్షేత్రాల జోలికి మాత్రం వెళ్లలేదని స్పష్టం చేసింది. రైళ్లు, రైల్వేస్టేషన్లకు దూరంగా ఉండాల్సిందిగా ఇరానీలను తొలుత ఇజ్రాయెల్ హెచ్చరించింది. తర్వాత కాసేపటికే దేశవ్యాప్తంగా బ్రిడ్జిలు, రైల్ నెట్‌వర్కులే లక్ష్యంగా క్షిపణులు, బాంబుల వర్షం కురిసింది.

## రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ

ఉపయోగించడమే లక్ష్యంగా కమిటీ ఆలోచనలు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి హోటల్ గ్రూపులు కూడా ఈ భవనాల నిర్వహణపై ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు. తాజ్, ఎట్మాస్పియర్ కోర్, లీలా, ఫెమా వంటి ప్రముఖ సంస్థలు ముందుకు వస్తున్న నేపథ్యంలో, మరిన్ని సంస్థలకు కూడా అవకాశం కల్పించే అంశంపై చర్చ జరిగింది. ఇక గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ప్రస్తుతం ఈ భవనాల నిర్వహణ, విద్యుత్ ఖర్చుల కోసం నెలకు సుమారు రూ. 25 లక్షల ప్రజా ధనం వ్యయమవుతోందని కమిటీ వెల్లడించింది. ఈ వ్యయాన్ని తగ్గిస్తూ, ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సబ్ కమిటీ తుది నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించనుంది. అనంతరం ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## బెంగాల్‌లో 91 లక్షల ఓట్లు తొలగింపు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేతో దాదాపు 91 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు తాజాగా గణాంకాలను విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కాకముందు బెంగాల్‌లో 7.66 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఎస్ఐఆర్‌తో 90.83 లక్షల మంది పేర్లు తొలగింపునకు గురయ్యాయి. అంటే 11.85 శాతం ఓట్లు రద్దయినట్లు తెలుస్తోంది. 60.06 లక్షల ఓటర్ల పేర్లను న్యాయ పరిశీలనలో ఉంచారు. వీటిపై జ్యుడీషియల్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. 27.16 లక్షల పేర్లను తొలగించారు. అంటే 45.22 శాతం ఓట్లు రద్దయినట్లు స్పష్టమవుతోంది. న్యాయ పరిశీలనలో ఉన్న 32.68 లక్షల ఓటర్ల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చారు. ఆ ఓట్లు సక్రమమేనని తేల్చారు. ముస్లింల జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్‌లోనే అత్యధికంగా ఓట్లు రద్దయ్యాయి. ఇక్కడ 4.55 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దులోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో 3.25 లక్షల ఓట్లను రద్దు చేశారు. మాల్డాలో 2.39 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. దక్షిణ 24 పరగణాల జిల్లాలో 2.23 లక్షలు, పూర్బ బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాడియా జిల్లాలో 2.98 లక్షల మందికి ఓటు వేసే అర్హత లేదని తేల్చేశారు. కోల్‌కతా సౌత్‌లో 28,000 ఓట్లు తొలగించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 23, 29న జరుగనున్నాయి. కొత్త ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చడం ఇప్పుడు సాధ్యం కాదని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసే వీలుంటుందని తేల్చిచెప్పింది.

## రాష్ట్రంలో నిర్బంధ పాలన, పోలీస్ రాజ్యం నడుస్తోంది

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, పూర్తిగా నిర్బంధ పాలన సాగిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా పరిగి ప్రాంతంలో భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న తనను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న రైతులను ఓదార్చడానికి, వారికి భరోసా కల్పించడానికి వెళ్తుంటే అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా రైతులను కలవకుండా అడ్డుకోవడం గొంతు నొక్కే ప్రయత్నమని, ఇది రాష్ట్రంలో ఒక 'పోలీస్ రాజ్యం' నడుస్తోందనడానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను హరీష్ రావు 'గడీల పాలన, బేడీల పాలన'గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఒక నిర్బంధ వాతావరణం నెలకొందని, విమర్శించే వారిని అక్రమ అరెస్టులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకమైన 'గుడ్డి పాలన' ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా రెండు, మూడు పంటలు పండే పచ్చని సాగు భూములను ఫ్యాక్టరీల కోసం లాక్కోవడానికి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో సాగుకు పనికిరాని భూములు చాలా ఉన్నాయని, అభివృద్ధి పేరుతో పంట భూములను నాశనం చేయవద్దని సూచించారు.

### సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ..

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం.!

అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు.

## రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చీకటి ఒప్పందం.. ఏపీ ప్రయోజనాలు తెలంగాణకు తాకట్టు..!

తిరుపతి డీబీఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం చర్చా గోష్టిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ అభివృద్ధిని విస్మరించడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఎత్తిపోతల పథకానికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేయలేని ప్రభుత్వం, అమరావతి పేరుతో రూ.2 లక్షల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే రెండేళ్లలో అమరావతికి రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని, అదే వేగంతో కొనసాగితే ప్రాజెక్ట్ పూర్తి కావడానికి 100 ఏళ్లకుపైగా పడుతుందని విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీకటి ఒప్పందం చేసుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు రోజా.. రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ పథకాన్ని నిలిపివేయడం అంటే ఈ ప్రాంత ప్రజల గొంతు కోయడమేఅన్నారు.. 87 శాతం పూర్తయిన ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని.. ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పాదయాత్ర చేపట్టి మహా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు

## ఏపీ ఇకపై రాజధాని లేని రాష్ట్రం కాదు..

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అధికారిక గుర్తింపు పొందిన సందర్భంగా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఇకపై రాజధాని లేని రాష్ట్రం కాదు ఆంధ్రప్రదేశ్.. అనిశ్చితిలో నిలిచిపోయిన భవిష్యత్తు కాదు మన రాష్ట్రం. అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అన్ని అన్నారు పవన్ కల్యాణ్.. ఏప్రిల్ 6 చారిత్రాత్మక రోజు అని తెలిపారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడం.. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం.. అలాగే భారత రాష్ట్రపతి ఆమోదం లభించడం ద్వారా.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూసిన ఆశయం చివరికి నెరవేరిందన్నారు పవన్ కల్యాణ్.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ప్రజల దీర్ఘకాల స్వప్నం సాకారమైందన్నారు పవన్ కల్యాణ్.. రాష్ట్ర విభజన తర్వాత 12 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలికిందన్నారు అన్నారు. అమరావతి కోసం భూములు ఇచ్చి త్యాగం చేసిన రైతులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు ఏపీ డిప్యూటీ సీఎం.. ఈ చారిత్రక ఘట్టానికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని అన్నారు. గతంలోని అనిశ్చితి, అంతరాయాలను దాటుకుని ప్రజల రాజధానిగా అమరావతిని నిర్మించుకుందామని.. స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యంతో ఏపీ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## ఏపీలో ఉద్యోగల జాతర.. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ భేటీలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఇప్పటివరకు కల్పించిన ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. నైపుణ్యం (౯ాఎఆశ్రీశ్రీ) పోర్టల్ తరహాలోనే, ప్రతి ఉద్యోగాన్ని ఆధార్ లేదా కేవైసీ (ఖ్జ) తో అనుసంధానం చేసి ట్రాక్ చేయాలని నిర్ణయించారు. తద్వారా పారదర్శకత పెరగడమే కాకుండా.. ఎంతమందికి ఉపాధి లభించిందనే అంశంపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంతో ఒప్పందాలు (వీశీఖం) కుదుర్చుకున్న 787 కంపెనీల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కమిటీ నిర్ణయించింది. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చేలా (+తీశీబఅఎఆఅస్త్ర) అధికారులు కృషి చేయాలని లోకేష్ సూచించారు. పరిశ్రమల స్థాపన, అనుమతుల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సింగపూర్, దుబాయ్ కంటే సులభతరమైన విధానాలను (జుఖంవ శీట ఐశీఅస్త్ర దీబంఅఅవం) అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అధికారులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో వివిధ రంగాల ద్వారా ఇప్పటివరకు సుమారు 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. చిన్న పరిశ్రమలైనా, భారీ పెట్టుబడులైనా తమకు సమానమేనని, యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యతని మంత్రులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మండలి (జుఐదీ)ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి శాఖలో ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు ఒక 'సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' (ూూాజ) ను నామినేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన ఎన్వోసీలు (చీూజం), అనుమతుల గడువును ట్రాక్ చేసేలా ఒక పటిష్టమైన వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నిరంతర పర్యవేక్షణ ద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు దిశానిర్దేశం చేసింది.

# కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి

(మొదటి పేజీ తరువాయి)

గెలిపించాలని కోరుతూ రేవంత్ రోడ్‌షోలు నిర్వహించారు. ఈ రోడ్‌షోల్లో అలాగే అక్కడి మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. విజయన్ హయాం ముగిసింది..: 'కేరళలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత కాంగ్రెస్ సీఎంలు కరుణాకరన్, ఉమెన్ చాందీలదే. పినరయి విజయన్ హయాం ముగిసింది. ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైంది. మూడింట రెండొంతుల మెజార్టీతో కేరళలో యూడీఎఫ్ పాలన రాబోతోంది. విజయన్ గాడ్‌ఫాదర్ నరేంద్ర మోదీ ఢిల్లీలో ఉన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి ర క్షిస్తున్నారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని, కేజ్రీవాల్‌తో సహా అనేక మంది నేతలను వేధిస్తున్న కేంద్రం.. విజయన్ జోలికి ఎందుకు వెళ్లడం లేదు? మోదీ, విజయన్‌ల మధ్య అవగాహనతోనే కేసులు, అరెస్టులు లేవు. వారిద్దరి బంధాన్ని కేరళ ప్రజలు అర్థం చేసుకున్నారు. పోలింగ్ బూత్‌కు వెళ్లి సరైన నిర్ణయం చెపుతారు..'అని సీఎం రేవంత్ అన్నారు. కేరళ సీఎం విజయన్, తెలంగాణ సీఎం రేవంత్‌ల మధ్య మాటల యుద్ధం లేఖల రూపంలో సాగుతూనే ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ కేరళ వెళ్లి చేసిన వ్యాఖ్యలకు 'ఎక్స్'వేదికగా విజయన్ కౌంటర్ ఇవ్వగా, విజయన్‌కు లేఖ రాస్తూ రేవంత్ అంతే ధీటుగా స్పందించారు. దీనికి మరోమారు విజయన్ లేఖ రూపంలో స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా రేవంత్ మరోసారి ప్రతి లేఖ రాశారు. 'కేరళ ప్రభుత్వ పనితీరుపై నేను గౌరవంగా, హుందాగా స్పందించాలని అనుకున్నా. కానీ మీ ప్రతిస్పందనలో అభ్యంతరకరమైన భాషను వాడారు. నేనెప్పుడూ ప్రత్యర్థుల తొందరపాటు వ్యాఖ్యలపై ఆవేశపూరితంగా స్పందించను. అయితే మీరు నీతి ఆయోగ్ ఇచ్చిన 202324 నివేదికను ఉదహరిస్తున్నారు. ఆ సమయంలో మేం అధికారంలో లేము. అది బీఆర్ఎస్, బీజేపీల పదేళ్ల దుష్పరిపాలనలో చివరి దశ. మేం అధికారంలోకి వచ్చిన 28 నెలల్లో ఏం జరిగిందనే దాన్ని ఆధారంగా చేసుకుని మమ్మల్ని అంచనా వేయండి. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ తదితర ఆర్థిక సూచీల్లో ఆర్‌బీఐ హ్యాండ్‌బుక్ 202425 గణాంకాల ప్రకారం కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలను తెలంగాణ అధిగమించింది. దేశంలోనే ముందు స్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ఇచ్చిన అవినీతి ర్యాంకులను కూడా నేను గౌరవిస్తాను. కానీ మీ ప్రభుత్వం స్వచ్ఛమైనది అయితే బంగారం స్మగ్లింగ్ కేసు ఎందుకు అపరిష్కృతంగా మిగిలిపోయింది. మీ కార్యాలయంలోని ఉన్నతాధికారులు, కీలక వ్యక్తులకు సంబంధాలున్నాయని ఆధారాలతో సహా బయటపడినా చర్యలేవి? శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5 కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలకు ఎందుకు జవాబు చెప్పడం లేదు? మా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్2047 దార్శనికతతో ముందెకెళుతోంది. అలాగే కేరళలో రాబోయే కొద్ది రోజుల్లో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం 'నవ కేరళ'దార్శనికతను అమలు చేస్తుందని నేను బలంగా విశ్వసిస్తున్నాను. కేరళ ప్రజలు త్వరలోనే ఈ మేరకు నిర్ణయం తీసుకుంటారు. జరగాల్సింది కూడా అదే..'అని రేవంత్ ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా కేరళ ఎన్నికల ప్రచారం ముగించిన సీఎం హైదరాబాద్ చేరుకున్నారు.



## భానుడి భగభగలు.. మజ్జిగతో ఉపశమనం

- పొనకల్ వారసంతలో పూర్ణచందర్రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**తొలివెలుగు, జన్నారం :** వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు జన్నారం మండలం పొనకల్ పట్టణంలో పూర్ణచంద్రావు (పీసీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది. పొనకల్ పట్టణ కేంద్రంలో ప్రతి మంగళవారం వారసంత జరుగుతున్న విషయం విదితమే. ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి, మండలంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు, రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న దరిమిలా.. వడగాల్పుల నుంచి ప్రజలను రక్షించే సదుద్దేశంతో పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం సంతకు వచ్చిన ప్రతి ఒక్కరికీ దాహార్తిని తీరుస్తూ చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలు డీహైడ్రేషన్ బారిన పడకుండా, వారి ఆరోగ్య రక్షణ కోసం ప్రతి మంగళవారం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమాజ సేవలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పల జలపతి, నోముల రాజ్‌కుమార్, చింతల సతీష్‌లతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, ఫౌండేషన్ సభ్యులు, విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

- బస్సు ప్రమాద బాధితురాలికి రూ.22,400 ఆర్థిక సాయం
- ఉత్సాహంగా ముగిసిన 10కే రన్



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) సిబ్బంది విధులకే పరిమితం కాకుండా తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ భక్తురాలికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. మరోవైపు శారీరక దారుఢ్యం కోసం డీజీ ఆదేశాల మేరకు 10కే రన్ ను విజయవంతంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా తిప్పాయగూడేనికి చెందిన అనిత అనే భక్తురాలు గత నెల మార్చి 21న స్వామివారి దర్శనార్థం యాదగిరిగుట్టకు వచ్చారు. దర్శనం అనంతరం కొండ కిందకు వెళ్లేందుకు బస్సు ఎక్కే క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో తోపులాట జరిగింది. సీటు కోసం భక్తులు ఒకేసారి ఎగబడటంతో అనిత కింద పడిపోయారు. అదే సమయంలో డ్రైవర్ అజాగ్రత్త వల్ల బస్సు టైరు ఆమె కాలుపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆమె దీనస్థితిని చూసి చలించిపోయిన ఎస్పీఎఫ్ సిబ్బంది మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. తోటి సిబ్బంది నుంచి రూ. 22,400 విరాళంగా సేకరించి బాధితురాలి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. తెలంగాణ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ (డీజీ) స్వాతి లక్రా ఆదేశాల మేరకు మంగళవారం యాదగిరిగుట్టలో సిబ్బందికి 10కే రన్ నిర్వహించారు. మండలంలోని తులసి కాటేజీ నుంచి మల్లాపురం వరకు ఈ పరుగు పందెం సాగింది. ఎస్పీఎఫ్ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారని ఎస్సై శేషగిరిరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది కనకయ్య, రాజయ్య, నాగేశ్వరరావు, మాణిక్ ప్రభు, మోహన్ రెడ్డి, రాజా గౌడ్, పాండు, గోపి, ప్రవీణ్, నందు నాయక్, కురుమూర్తి, రమేష్, వీరేష్, మురళి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, సిద్ధులు, నవీన్, సందీప్ రెడ్డి, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు 'స్మార్ట్' సేవలు

- టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- డిజిటల్ పద్ధతిలో రికార్డుల నమోదుకు సూచన

**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు, సేవల పర్యవేక్షణను సులభతరం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్టలో అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టీచర్లకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ, ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీల పాత్ర కీలకమన్నారు. పాత పద్ధతిలో రిజిస్టర్ల నిర్వహణ భారంగా ఉన్న తరుణంలో, ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లను అందించిందని తెలిపారు. వీటి ద్వారా డిజిటల్ విధానంలో పిల్లల సమాచారాన్ని, పోషకాహార వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చని వివరించారు. ఈ సాంకేతికత ద్వారా పర్యవేక్షణ వేగవంతం కావడమే కాకుండా, పారదర్శకత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి టీచర్లు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వలిగొండలో గ్యాస్ 'మాయాజాలం'.. సామాన్యుడికి 'నో'.. వ్యాపారులకు 'ఎస్'!

- గృహ వినియోగ సిలిండర్లు దారి మళ్లింపు
- నల్లబజారులో ఒక్కోటి రూ. 2,0002,500 వరకు విక్రయం
- పది రోజులు గడిచినా అందని సిలిండర్లు.. గృహిణుల ఆవేదన
- నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న అధికారులు





**తొలివెలుగు, వలిగొండ:** వలిగొండ మండలంలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గృహ వినియోగదారులకు "నో స్టాక్" అంటూ చేతులెత్తేస్తున్న గ్యాస్ ఏజెన్సీలు, అదే సిలిండర్లను వ్యాపార అవసరాలకు అక్రమంగా మళ్లిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కృత్రిమ కొరత సృష్టించి దందా

మండలంలోని పలు ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా గ్యాస్ కొరతను సృష్టిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గృహిణులు గ్యాస్ బుక్ చేసుకుని పది రోజులు దాటినా సరఫరా జరగడం లేదు. గోదాములకు వెళ్లి అడిగితే "లారీ రాలేదు.. స్టాక్ లేదు" అనే సమాధానమే వస్తోంది. అయితే ఇదే సమయంలో రాత్రి వేళల్లో ఆటోల ద్వారా సిలిండర్లు రహస్యంగా హోటళ్లు, బజ్జీ బండ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

### నల్లబజారులో భారీ దోపిడి

ప్రభుత్వం నిర్ణయించిన ధరలు పక్కనపెట్టి, అత్యవసరంగా సిలిండర్ కావాల్సి వస్తే వినియోగదారుల నుంచి రూ. 2,000 నుంచి రూ. 2,500 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కమర్షియల్ సిలిండర్ల ధరలు ఎక్కువగా ఉండటంతో, వ్యాపారులు డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తూ డీలర్లతో కుమ్మక్కవుతున్నారని తెలుస్తోంది.

### పట్టించుకోని అధికార యంత్రాంగం

ఈ అక్రమాలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు చేసినా నామమాత్రంగా నిర్వహించి వదిలేస్తున్నారని, కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### గృహిణుల ఆవేదన

"పది రోజుల క్రితమే గ్యాస్ బుక్ చేశాం.. ఇంకా రాలేదు. ఏజెన్సీకి వెళ్తే సరైన సమాధానం చెప్పడం లేదు. కానీ హోటళ్లలో మాత్రం సిలిండర్లు కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి" అని ఓ గృహిణి ఆవేదన వ్యక్తం చేశారు.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

క్షేత్రస్థాయిలో డీలర్ల ఇష్టారాజ్యం సామాన్యులకు శాపంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ గోదాముల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**తొలివెలుగు ప్రతినిధి, వలిగొండ**

## మృతుడి కుటుంబానికి 'చేయూత'



- రూ. 80 వేల ఆర్థిక సాయం అందజేత
- జాల గ్రామ పంచాయతీ స్వీపర్ బుచ్చి రాములు మృతి
- ఆపన్న హస్తం అందించిన సీఐ రాంసింగ్ కుటుంబ సభ్యులు

**తొలివెలుగు, రాజపేట:** రాజపేట మండలంలోని జాల గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయతీ స్వీపర్ కేశపురం బుచ్చి రాములు కుటుంబానికి పలువురు దాతలు అండగా నిలిచారు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సీఐ రాంసింగ్ కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి మొత్తం రూ. 80 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బుచ్చి రాములు మృతితో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడిపోయిన విషయం తెలుసుకున్న సీఐ రాంసింగ్ పెద్ద కుమార్తె, అల్లుడు ఠాకూర్ కవిత–గోపాల్ సింగ్ రూ. 25 వేలు అందజేశారు. అలాగే ఠాకూర్ నారాయణ సింగ్, ఠాకూర్ శంకర్ సింగ్ కుటుంబ సభ్యులు మరో రూ. 25 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మృతుడి దశదిన కర్మ ఖర్చుల నిమిత్తం సీఐ చిన్న కుమార్తె, అల్లుడు మమత–మధుసూదన్ దంపతులు రూ. 30 వేలను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నవనీత నర్సింలు, ఠాకూర్ నర్సింగ్ బాన్సింగ్, దొబ్బల గణేష్ తదితరులు పాల్గొన్నారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన దాతలను గ్రామస్తులు అభినందించారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే అసత్య ప్రచారాలు

- బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఫైర్
- రాజపేట ప్రగతిని అడ్డుకోవద్దు



**తొలివెలుగు, రాజపేట:** రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాజపేట మండలం ప్రగతి పథంలో దూసుకుపోతుంటే, ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ విమర్శించారు. మంగళవారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రధాన రహదారులపై హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే.. ప్రతిపక్ష నేతలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై బురద చల్లడం మాని, ప్రతిపక్షంగా నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే బాగుంటుందని హితవు పలికారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకుల వంకర బుద్ధులకు కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పెంటయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యదర్శులు ఇంజ నరేష్, పిట్టల జయరాములు, ఏఎంసీ డైరెక్టర్ విట్టల్, నాయకులు మెండు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశానికి ఘన సన్మానం

- పూస బాలకిషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షల వెల్లువ
- ఇంద్రపాలనగరం కాంగ్రెస్ శ్రేణుల హర్షం



**తొలివెలుగు, నకిరేకల్/ రామన్నపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పూస బాలకిషన్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, జన హృదయ నేతగా వీరేశం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు విప్ పదవి దక్కడం నకిరేకల్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో నకిరేకల్ నియోజకవర్గం మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయండి

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశం
- మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష

**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేసి, పేదల సొంత ఇంటి కలను సాకారం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక వసతుల కల్పనపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే స్లాబ్ లెవల్ పూర్తి చేసుకున్న ఇళ్లకు వెంటనే గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వంగపల్లి పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

### ప్రజా సమస్యలపై అలసత్వం వద్దు..

గ్రామాల్లో పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడకూడదని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విప్ పేర్కొన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించి, ప్రక్రియను సజావుగా సాగించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. పూరిగుడిసెల్లో ఉంటున్న అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామాల నిర్మాణంలో వార్డు సభ్యులదే కీలక పాత్ర

- ప్లాస్టిక్ రహితంపై దృష్టి సారించాలి
- రాజపేటలో ముగిసిన రెండో రోజు శిక్షణా తరగతులు

**తొలివెలుగు, రాజపేట:** గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, అప్పుడే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని టీఓటీ (శిక్షకులు) రేకులపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యుల రెండో బ్యాచ్‌కు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం, గ్రీనరీ పెంపొందించడంలో వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా గ్రామాలను 'ప్లాస్టిక్ రహిత' ప్రాంతాలుగా తీర్చిదిద్దడంలో సభ్యులు ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. వార్డు సభ్యులకు ఉన్న హక్కులు, విధులు, బాధ్యతలపై ఆయన సుదీర్ఘంగా వివరించారు. పంచాయతీ నిధుల వినియోగం, వార్డు పరిధిలోని సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో డీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షురాలిగా జి. యాదమ్మ, కార్యదర్శిగా ఎన్. లక్ష్మి
- రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) గ్రామ శాఖ నూతన కమిటీని యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాతకాని కిష్టమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ.. దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం, దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగాల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని, దీనిపై డీహెచ్‌పీఎస్ తన పోరాటాన్ని ఉధృతం చేస్తుందని వివరించారు. నూతన కమిటీ వివరాలు: గ్రామ శాఖ అధ్యక్షురాలిగా జి. యాదమ్మ, కార్యదర్శిగా ఎన్. లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా ఎస్. లక్ష్మి, కోశాధికారిగా బి. పద్మ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా నాయకులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యురాలు మాధురి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో ఉచిత వైద్య శిబిరం

- ప్రజలందరికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- రక్త పరీక్షలు చేసి మందుల పంపిణీ
- గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య

**తొలివెలుగు, రాజపేట:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలను చేరవేసేందుకు ప్రభుత్వం ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేస్తోందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ పరీక్షలను నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యులు మోసెస్ రాజ్, పల్లె దవాఖాన డాక్టర్ మానస ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి. కార్యక్రమంలో హెచ్‌ఈఓ భీకూ నాయక్, సూపర్‌వైజర్లు ప్రేమలత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవాదాయం స్వాహా!

నారసింహ క్షేత్రం లో ఓ అధికారి చెప్పిందే వేదం.. చేసిందే శాసనంగా జరుగుతోంది. ఆలయంలో అసిస్టెంట్ అధికారిగా పనిచేస్తున్న ఆయన తాను పక్కా లోకల్ అంటూ అక్కడకు వచ్చే అధికారులను తనకున్న రాజకీయ పలుకుబడితో బెదిరించడం, ఎన్ని అక్రమాలకు పాల్పడినా చూసీచూడనట్లు వదిలేయాలంటూ స్థానిక నేతలతో చెప్పించడంతో ఆ అధికారి ఆగడాలకు అంతులేకుండా పోతోంది. తాజాగా స్థానిక ప్రజాప్రతినిధి ఒత్తిడి మేరకు ఓ ముఖ్య అధికారిపై బదిలీ వేటు వేసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఈయన అక్రమాలపై సమాచారం అందింది. దీంతో వారు అసలు ఆ క్షేత్రంలో ఏం జరుగుతున్నదంటూ ఆరా తీస్తున్నారు.తెలంగాణ పర్యాటకందఇటీవల విదేశీ కల్యాణాలు, డాలర్ల అక్రమా ల్లో ఆడిట్ అభ్యంతరాల నేపథ్యంలో రూ.7లక్షలు చెల్లించిన ఉద్యోగుల్లో ఈ అధికారి పేరు లేకుండా మేనేజ్ చేశారన్న చర్చ జరుగుతోంది. ఈ క్షేత్రంలో పనిచేస్తున్న అధికారుల్లో కొందరు అక్రమార్జనతో కోట్లకు పడగలెత్తారు. ఒక్కొక్కరిదీ ఒక్కో తీరు అయితే ఒక అధికారి మాత్రం వీరందరికీ భిన్నంగా ఉంటూ స్థానిక ప్రజాప్రతినిధితో తనకున్న పలుకుబడితో అధికారులను బెదిరిస్తూ ఆలయంలో జరిగే ప్రతి వ్యవహారంలో తన వాటా తనకు దక్కేలా స్కెచ్ వేసుకున్నాడు. రెండున్నరేళ్లుగా తన స్నేహితుడైన ఒకనేత అండదండలతో ఈ అధికారి చేస్తున్న దందాతో అతను కోట్లరూపాయలకు పడగెత్తాడనే చర్చ



జరుగుతోంది. దేవస్థానంలో సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించి, అసిస్టెంట్ కార్యనిర్వహణాధికారి వరకు ఎదిగిన ఆ ఉద్యోగి స్థానికుడు కావడంతో ఆయన చేసిందే శాసనంగా దేవస్థానంలో నడుస్తుంది. అసలు ఆ ఉద్యోగి ప్రమోషన్లలోనే అక్రమాలు జరిగాయని, అతడికి అర్హత లేకున్నా పదోన్నతి కట్టబెట్టి చివరకు ఈ స్థాయికి రావడం వెనుక లోకల్ బెదిరింపులు ఉన్నాయని దేవాదాయశాఖ అధికారులే చెప్పుకుంటున్నారు. దేవాలయానికి ఏ అధికారి ముఖ్య బాధ్యతల్లో వచ్చి పోయినా తాను మా త్రం లోకల్ అంటూ పెద్ద ఎత్తున దందాలు చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. పట్టణంలో ఆయన నిర్మించిన ఇంటి విలు వ సుమారు ఐదుకోట్ల ఉంటుందని ఆ క్షేత్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానికుడైన ఆ అధికారికి అధికార పార్టీకి చెందిన ఓ నేత అండదండలు భారీగా ఉండడంతో ఆలయ ఉద్యోగులంతా అసిస్టెంట్ అధికారి చెప్పిందే చేస్తూ అడిగినంత ఇస్తూ కష్టమైనా నష్టమైనా అప్పోసప్పో చేసి ముడుపులు చెల్లిస్తున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ స్థాయిలో ఉండాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం
- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.. 68 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు

**తొలివెలుగు, యాదాద్రిభువనగిరి :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని జాతీయ స్థాయి ప్రమాణాలకు (ఎన్.క్యూ.ఏ.ఎస్) అనుగుణంగా ఉండాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా పేదలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం" అనే నినాదంతో ఈ ఏడాది ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధుల్లో ప్రతిభ




కనబరిచిన 68 మంది ఆరోగ్య సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో ప్రజలు తాగునీటి విషయంలో జాగ్రత్తలు వహించాలని,



పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈవో శోభారాణి, డీఆర్డీవో నాగిరెడ్డి, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల్లో వసతుల మెరుగుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- భువనగిరిలో లైబ్రరీ తనిఖీ.. అభ్యర్థులతో ముఖాముఖి



**తొలివెలుగు, యాదాద్రిభువనగిరి :** జిల్లా గ్రంథాలయాల్లో పాఠకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీలోని పుస్తకాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఎన్ని గ్రంథాలయాలు ఉన్నాయి? కొత్తగా నిర్మాణంలో ఉన్న భవనాల పురోగతి ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారు ఏ ఏ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు.. గ్రంథాలయంలో సరిపడా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా? అని ఆరా తీశారు. త్వరలోనే డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, కార్యదర్శి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వీరవెల్లిలో జేసీబీ దగ్ధం

- షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న డ్రైవర్

తొలివెలుగు, యాదాద్రిభువనగిరి : భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు ఓ జేసీబీ వాహనం దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరవెల్లి గ్రామానికి చెందిన మదాను జార్జ్‌కు చెందిన జేసీబీ వాహనం గ్రామంలోని ఓ ప్రాంతంలో ట్రాక్టర్లలో మట్టిని నింపుతోంది. పని ముగించుకుని తిరిగి వెళ్లే క్రమంలో ఒక్కసారిగా జేసీబీ స్టీరింగ్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు వాహనమంతా వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తమై వెంటనే కిందికి దూకడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న భువనగిరి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే జేసీబీ వాహనం భారీగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో సుమారు లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.





# బాధితుడి చెంతకే పోలీస్.. ఆసుపత్రిలోనే ఫిర్యాదు నమోదు

- వలిగొండ ఎస్ఐ యుగేందర్ వినూత్న చొరవ
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి నుంచి వివరాల సేకరణ



**తొలివెలుగు, వలిగొండ :** పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్న బాధితుడికి న్యాయం అందించేందుకు వలిగొండ పోలీసులు వినూత్నంగా స్పందించారు. బాధితుడు ఉన్న ఆసుపత్రికే వెళ్లి వివరాలు సేకరించి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరసింహపై అదే గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య కర్రతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు స్థానిక రేణుకాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతను స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే పరిస్థితి లేకపోవడంతో, ఎస్ఐ యుగేందర్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ జాఫర్, టెక్ టీమ్ కానిస్టేబుళ్లు అనిల్, శంకర్, మహిళా కానిస్టేబుల్ సింధు ఆసుపత్రికి చేరుకున్నారు. బాధితుడిని పరామర్శించి, అతని నుంచి ఫిర్యాదు స్వీకరించారు. న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బి.ఎన్.ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు. పోలీసుల ఈ తక్షణ స్పందన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేరరహిత సమాజమే లక్ష్యం!

- నిదానపల్లి గ్రామస్తులకు ఎస్ఐ నాగరాజు దిశానిర్దేశం
- డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



**తొలివెలుగు, రామన్నపేట:** ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు, నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు నిదానపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రామన్నపేట ఎస్ఐ డి.నాగరాజు పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్ ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నేటి తరం యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ఫోన్లకు వచ్చే ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని సూచించారు. చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని, ఆడపిల్లలను చదివించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు (100) సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నరసింహ, సురేష్, మధు, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ పునరుద్ధరణకు సహకరించండి

- సాధన సమితి ఆధ్వర్యంలో పోలీసు అధికారుల సన్మానం
- పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి

తొలివెలుగు, రామన్నపేట: రాబోయే నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా ప్రకటించాలని కోరుతూ 'రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి' నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మంగళవారం స్థానిక సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.నాగరాజులను కలిసి రామన్నపేట నియోజకవర్గ చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా అధికారులను ఘనంగా సన్మానించి, నియోజకవర్గ ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ.. ఒకప్పుడు రామన్నపేట నియోజకవర్గం ఎంతోమంది గొప్ప నాయకులకు, అధికారులకు వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. నియోజకవర్గానికి కావాల్సిన అన్ని రకాల కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వానికి పంపే నివేదికల్లో ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులను, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎర్ర రమేష్ గౌడ్, ఎస్కే చాంద్, వర్తక వ్యాపార సంఘం నాయకుడు పోతరాజు శంకరయ్య, పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వరికల్ గోపాల్, టిడిపి మండల అధ్యక్షుడు ఎండి ఫజల్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత గడ్డం యాదగిరి, డాక్టర్ నకిరేకంటి అశోక్, బీజేపీ నాయకుడు ఏలూరు రవి, బీఎస్పీ మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్, సాధన సమితి నాయకులు పెండెం రవీందర్, బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల ఆత్మగౌరవ సమరం.. మంగళగిరిలో 'ధర్మ దీక్ష'



- హక్కుల కోసం ఆమరణ దీక్షకు దిగుతున్న రామచంద్ర యాదవ్
- ఆంధ్ర సరిహద్దులు దాటిన ఉద్యమ సెగ.. తెలంగాణ నుంచి సంఘీభావం
- తెలంగాణ నుంచి సంపూర్ణ మద్దతు: డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

**తొలివెలుగు , చౌటుప్పల్ :** ఆంధ్రప్రదేశ్‌లోని బీసీల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఈనెల 11వ తేదీ నుంచి మంగళగిరిలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆ పార్టీ పీఏసీ సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళగిరిలోని పూలే-మండల్ భవన్‌లో ఈ 'బీసీ ధర్మ దీక్ష' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 31 వరకు ప్రభుత్వం ముందుంచిన ఐదు ప్రధాన డిమాండ్లపై ఎలాంటి స్పందన రాకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, అమరావతిలో వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు, సమగ్ర కులగణన, జనాభా ప్రాతిపదికన 44 శాతం రిజర్వేషన్లు, కార్పొరేషన్లకు తక్షణ నిధుల విడుదల వంటి డిమాండ్ల సాధనే ఈ దీక్ష లక్ష్యమన్నారు. ఈ పోరాటానికి తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సోదరులు, యువత, మేధావులు గర్జనాత్మక మద్దతు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు.



# పిల్లల ఆరోగ్యమే.. దేశ సౌభాగ్యం!

- చందన స్కూల్‌లో దంత వైద్య శిబిరం
- ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్
- విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శివకుమార్





**తొలివెలుగు, చౌటుప్పల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని చందన పాఠశాలలో ఉచిత దంత పరీక్షలు, చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దంత వైద్యుడు డా.పాశం శివకుమార్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, దంత సంరక్షణపై సూచనలు చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం కోసం పాఠశాలల్లో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జ్ఞానేంద్రియాల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, పిల్లలకు చిన్నతనం నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు నేర్పించాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్ పాక చిరంజీవి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో మోగుదాల రమేష్ గౌడ్, విశ్రాంత అధ్యాపకుడు నాగభూషణం, రిటైర్డ్ ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ శంకర్ పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్వప్న, పద్మ, అర్చన, గీత తదితరులు పాల్గొన్నారు.




# మరణించిన హోంగార్డు కుటుంబానికి అండగా 'బీమా'

- జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా రూ. 34 లక్షల చెక్కు అందజేత

**తొలివెలుగు, చౌటుప్పల్/భువనగిరి :** విధి నిర్వహణలో ఉంటూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు సుర్వి వెంకటేశం కుటుంబానికి ప్రభుత్వం, బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం లభించే బీమా సొమ్మును మంగళవారం అందజేశారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వెంకటేశం ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఆయన వేతన ఖాతా ఉన్న యాక్సిస్ బ్యాంక్ ద్వారా రూ. 34 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి అండగా ఉండటమే కాకుండా, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ టి. శ్రీనివాస్, క్లస్టర్ హెడ్ కొల్లు గోపికృష్ణ, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# చినకొండూరులో అక్రమ మద్యం పట్టివేత



**తొలివెలుగు, చౌటుప్పల్:** చౌటుప్పల్ మండలం చినకొండూరు గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కిరాణా దుకాణంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ ఎ. నరేష్ (హెచ్‌సీ 2314), ఎఆర్‌పీసీ 7967 సీతారామరెడ్డితో కలిసి పెట్రోల్ మొబైల్-1 డ్యూటీ నిర్వహిస్తున్న సమయంలో గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకుని కిరాణా దుకాణాన్ని తనిఖీ చేయగా పెద్ద ఎత్తున కేఎఫ్ బీర్లు, రాయల్ స్టాగ్, సిగ్నేచర్ బ్రాండ్ల మద్యం సీసాలు లభించాయి. దుకాణ యజమాని పూర కర్ణాకర్ (44), తండ్రి అంజనేయులు, చినకొండూరు గ్రామ నివాసిగా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు.



# బస్సు లేక విద్యకు దూరం.. ఆర్టీసీ ఆర్ఎంకు 'మునిపంపుల' వినతి

- తొమ్మిది గ్రామాలపై ఆర్టీసీ నిర్లక్ష్యం తగదు
- రామన్నపేట - అమ్మానబోలు రూట్‌లో బస్సు పునరుద్ధరణ డిమాండ్
- రెండేళ్లుగా నిలిచిన సేవలు.. విద్యార్థుల అవస్థలు
- మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

**తొలివెలుగు, రామన్నపేట/నల్లగొండ:** రామన్నపేట - అమ్మానబోలు రూట్‌లో గత రెండేళ్లుగా నిలిచిపోయిన పల్లెవెలుగు బస్సు సేవలను తక్షణమే పునరుద్ధరించాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నల్లగొండలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) జానీరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా నిరంతరాయంగా నడిచిన బస్సు సేవలు రెండేళ్ల క్రితం నిలిచిపోవడంతో తొమ్మిది గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మునిపంపుల, దుబ్బాక, పల్లివాడ, ఎన్నారం, బాచుప్పల, సూరారం, తుర్కపల్లి తదితర గ్రామాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు రామన్నపేటలోని విద్యాసంస్థలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తూ రోజుకు రూ.100 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఈ ఆర్థిక భారాన్ని భరించలేక పలువురు విద్యార్థులు చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వాహనాలపై ఆధారపడటం వల్ల భద్రతా సమస్యలు తలెత్తి ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. తొమ్మిది గ్రామాలకు ఏకైక రవాణా ఆధారమైన ఈ బస్సును పునరుద్ధరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గంటెపాక శ్రీను, మాజీ వార్డు సభ్యులు బూడిద బిక్షం, సంజీవ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, శ్రీకృష్ణ, నకిరేకంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..




# చిచ్చు పెట్టొద్దు

బాలీవుడ్‌హీరోయిన్లు యామీ గౌతమీ, కృతి సనన్‌మధ్య సోషల్‌మీడియా వేదికగా వివాదం తలెత్తింది. ఇటీవల జరిగిన 'జీ సినీ అవార్డ్స్' వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న కృతి సనన్ ఫొటోను యామీ గౌతమీ లైక్‌చేసింది. అయితే దీనిపై నెట్టింట పెద్ద దుమారమే రేపింది. ఈ వివాదం మరింత ముదురుతుండటంతో తాజాగా యామీ గౌతమీ క్లారిటీ ఇచ్చింది. 'నేను మరో నటిని తక్కువ చేసే విధంగా ఉన్న రీల్‌ను లైక్ చేశానని నా దృష్టికి వచ్చింది. నిజానికి ప్రతిరోజూ మమ్మల్ని వందలాది పోస్టుల్లో ట్యాగ్ చేస్తూ ఉంటారు. అవార్డు ఫంక్షన్ హడావిడిలో పొరపాటున ఆ వీడియోపై క్లిక్ అయి ఉండవచ్చు. అంతే తప్ప కావాలని చేసింది మాత్రం కాదు. నా కెరీర్‌లో ఎప్పుడూ ఇలాంటి చీప్ టెక్నిక్స్ వాడలేదు. నాకు అసలు పీఆర్ టీమే లేదు. అవార్డుల విషయంలో నా ఒపీనియన్ ఏంటో ఇప్పటికే చాలాసార్లు చెప్పేశాను. నేను ఎవరి మెప్పుకోసమే, గుర్తింపు కోసమో పనిచేయడం లేదు. నా పని మీద మాత్రమే నాకు నమ్మకం ఉంది. సోషల్ మీడియాలో వచ్చే గాసిప్స్ నమ్మవద్దు. క్లిక్‌బైట్ వార్తల కోసం గౌరవప్రదమైన నటీమణుల మధ్య చిచ్చు పెట్టొద్దు' అంటూ గౌతమీ వివరణ ఇచ్చింది.




# చిరంజీవికి ఎన్టీఆర్ పురస్కారం, కమల్ హాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు

తెలుగు చలనచిత్ర రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కళాకారులకు ఇచ్చే ప్రతిష్టాత్మక 'గద్దర్ అవార్డుల' (2025) విజేతల జాబితా శనివారం అధికారికంగా విడుదలైంది. ఈ ఏడాది అత్యున్నత పురస్కారాల్లో భాగంగా చిత్రసీమకు చెందిన ఇద్దరు దిగ్గజ నటులకు అరుదైన గౌరవం దక్కింది. తెలుగు సినిమాకు మెగాస్టార్ చిరంజీవి అందించిన అసమానమైన సేవలకు గుర్తింపుగా ఆయనను ప్రతిష్టాత్మకమైన 'ఎన్టీఆర్ జాతీయ పురస్కారం'తో ప్రభుత్వం సత్కరించనుంది. అలాగే వెండితెరపై తన విలక్షణ నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న లోకనాయకుడు కమల్ హాసన్‌ను 'పైడి జయరాజ్ అవార్డు' వరించింది. ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఈ స్పెషల్ జ్యూరీ అవార్డుల వివరాలను ప్రకటించారు. 2025 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలు, షార్ట్ ఫిల్మ్‌ల నుండి ఈ ఎంపిక జరిగింది. ఈ ప్రతిష్టాత్మక జాబితాలో నటి జయసుధకు 'ఏఎన్నార్ పురస్కారం', ప్రముఖ నిర్మాత అశ్విని దత్‌కు 'నాగిరెడ్డి చక్రపాణి అవార్డు', గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు 'సినారే అవార్డు' దక్కాయి. ఈ పురస్కారాలను ఈ నెల మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా ప్రదానం చేయనున్నారు.





# వెంకటేష్– అనిల్ రావిపూడి కాంబోలో మరో చిత్రం.



టాలీవుడ్‌లో విజయవంతమైన కాంబినేషన్‌లలో ఒకటిగా నిలిచిన విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి జోడీ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబినేషన్‌లో ఐదో సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు వెంకటేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2,ఎఫ్ 3వంటి చిత్రాలు భారీ విజయాన్ని సాధించాయి. అలాగే సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు వంటి చిత్రాలు కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో మరో ఎంటర్‌టైనింగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నందమూరి కళ్యాణ్ రామ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఆయన పాత్ర కథలో కీలక మలుపు తిప్పేలా ఉంటుందని తెలుస్తోంది. వెంకటేష్ కళ్యాణ్ రామ్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈ సినిమాలో వెంకటేష్ సరసన హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటించనున్నట్లు తెలుస్తోంది. మహానటి చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు సమాచారం. అయితే కళ్యాణ్ రామ్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎంపిక ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించనుండగా, సినిమాటోగ్రఫీ బాధ్యతలను సమీర్ రెడ్డి చేపట్టనున్నారు. నిర్మాణ బాధ్యతలను షైన్ స్క్రీన్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ప్రస్తుతం వెంకటేష్ నటిస్తున్న సినిమా పూర్తికాగానే ఈ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభం కానుంది. జూన్ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. అనిల్ రావిపూడి ప్రత్యేకమైన కామెడీ స్టైల్, వెంకటేష్ టైమింగ్ కామెడీకి తోడు కళ్యాణ్ రామ్ పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండనుండటంతో ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# స్పెషల్ ఈవెంట్

'అమిగోస్' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ కస్తూరీ ఆషికా రంగనాథ్.. ఫస్ట్‌సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల మనసులను కొల్లగొట్టింది. ఆతర్వాత 'నా సామిరంగా' తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ అందాల భామ. ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం 'విశ్వంభర'తోపాటు 'సర్దార్ 2' వంటి భారీ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ బ్యూటీ.. తాజాగా 'ఫర్ ఏ వెరీ స్పెషల్ ఈవెంట్' అంటూ కొన్ని ఫొటోలని ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. చేతిలో తెల్లని గులాబీ, ముక్కుకు ముక్కెరతో గుండె గిల్లుతున్న ఈ అందాల భామ లేటెస్ట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. లెహంగాలో మెరిసిపోతున్న ఆషికా అందానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.'అందమైన గులాబీ సంథింగ్ అమ్మడూ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.

